విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 24 జనవరి 2023

సీసీ కెమెరాల ఏర్పాటు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని హావలిగి గ్రామం నందు సోమవారం జిల్లా ఎస్పీ పకీరప్ప సూచనల మేరకు సీసీ కెమెరాల ఉపయోగాలు తెలుసుకొని అప్పయ్య శెట్టి తన నివాసం చుట్టు ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వాటిని పాల్తూరు ఎస్సై జి. రామచంద్రయ్య, సిబ్బంది కలిసి పరిశీలించారు.

టౌన్ బ్యాంక్ పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-ఉరవకొండ: కోఆపరేటివ్ టౌన్ బ్యాంకుకు కావలసిన 11 మంది డైరెక్టర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఎన్నికలు నిర్వహించకుండానే పాలకవర్గం ఎంపికయింది. సోమవారం నామినేషన్లు ఉపసంహరణ తర్వాత ప్రవీణ్ కుమార్, కనేకల్ కాజా మైనుద్దీన్, గాజుల నాగరాజు, గిద్దలూరు వెంకటేశులు, చెంగలి మహేష్, పెద్దకోట్ల రమేష్, పెద్దకోట్ల శ్రీనివాసులు, ఇంతియాజ్ భాషా, మినుగా ఎర్రిస్వామి, ఎన్ వెంకటస్వామి, సాధు కుల్లాయి స్వామి, డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జీకే బాలగంగాధర్ తెలిపారు. 25న అధ్యక్షుడు ,ఉపాధ్యక్షుడు ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - శెట్టూరు: మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నూతన కమిటీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ హరి గోపాల్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 28 సంవత్సరాల ఉద్యమ చరిత్రను పోరాటాన్ని వివరించడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నిక ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ సభ్యులు మండల అధ్యక్షుడిగా తిప్పేస్వామి, గౌరవ అధ్యక్షుడిగా మారన్న, గౌరవ సలహాదారులు కరిడిపల్లి తిమ్మప్ప, ఉపాధ్యక్షులుగా ఎర్రబోరేపల్లి మహేష్, పాలాక్షి, అధికార ప్రతినిధి బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ఎం సురేష్, కార్యదర్శి సురేష్ జరిగింది. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ జయప్రకాష్, సాకే గురుమూర్తి, రాయదుర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి వన్నూరు స్వామి పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-గుంతకల్లు : జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని పరిటాల రవి కళ్యాణ మండపంలో ఆర్టీఓ రాజబాబు అధ్యక్షతనలో జాతీయ రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు అనంతపురం జిల్లా డిటిసి శివరాం ప్రసాద్, గుంతకల్లు డిఎస్పి నరసింగప్ప, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి ,సిఐలు రామసుబ్బయ్య ,గణేష్ లు పాల్గొన్నారు.అనంతరం మహేంద్ర కళ్యాణ మండపం నుండి బైక్ ర్యాలీని నైరుతి రెడ్డి చేతుల మీదగా పచ్చ జెండాను ఊపి ప్రారంభించారు. ఎస్సైలు గోపాలుడు, నరేంద్ర కుమార్, మురారి ,సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉరవకొండ: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరంలో కిమ్స్,సవేరా ఆస్పత్రికి సంబంధించిన కార్డియాలజీ, ఆర్థో, జనరల్ మెడిసిన్ తో పాటు స్త్రీ సంబంధిత వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు, మరియు వైద్య సిబ్బంది పాల్గొని సేవలందించారు. శిబిర నిర్వహణకు స్పాన్సర్లుగా చందా కేశన్న, కొమ్మసాని బాలచంద్ర, సప్తగిరి మల్లికార్జున తమ సేవలను అందించారు. క్లబ్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి నజీర్, క్లబ్ సభ్యులు సి నాగేశ్వరరావు, బాలచంద్ర, సురేంద్ర, గణేష్ బాబు, ఎం సి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు అందడమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-గుంతకల్లు: క్షేత్రస్థాయిలో ప్రజలకు నవరత్నాలు అందించడమే సీఎం జగన్ లక్ష్యం అని ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి అన్నారు.పట్టణంలో సోమవారం 16వ వార్డ్ లో గడప-గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సంక్షేమ పథకాలపై వివరించారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, చైర్పర్సన్ భవాని,వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దుల శంఖర్,జింకల రామంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలలో అధిక పోషకాలు

విశాలాంధ్ర-రాప్తాదు: చిరుధాన్యాల వినియోగంతో శరీరంలో పోషక విలువలు మెండుగా ఉంటాయని ఏడీఏ వెంకటరాముడు సూచించారు. మండలంలోని యం.చెర్లోపల్లి గ్రామంలో సోమవారం జాతీయ చిరుధాన్యాల ప్రోత్సాహక సంవత్సరం- 2023 నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటరాముడు మాట్లాడుతూ ప్రస్తుతం అధిక మంది రైతులు చిరుధాన్యాల సాగుపై మక్కువ చూపుతున్నారని, వాటిని ఆహారంగా తీసుకోవడంతో శరీరానిక కావలసిన పోషక విలువలు లభ్యమవుతాయన్నారు. ఏఓ జి.శుభకర్, ఎంపీఈఓ రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని హెచ్. సిద్ధాపురం

గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈనెల జనవరి 26న రిపబ్లిక్ డే దినోత్సవం శుభ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు సోమవారం క్రీడ పోటీలను నిర్వహించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ రన్నింగ్ రెస్, లాంగ్ జంప్, మొదలగు ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాంత్ రాజ్, ఉపాధ్యాయుడు హనుమంత యాదవ్, రామాంజనేయులు, పిఈటి హనుమంతరాయుడు మాధవ్, లత, హనుమంత రాయప్ప, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆ రెండు పార్టీలకు రోజులు దగ్గర పడ్డాయి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు బిజెపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లు కంకణం కట్టుకున్నాయని, అలా చేస్తే ఉద్యమం పెద్ద ఎత్తున చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాఫర్ హాజరై 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించిన విశాఖ ఉక్కు అని 67 మంది

ఎమ్మెల్యేలు, ఏడు మంది ఎంపీలు, 27,000 మంది రైతులు సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రధాన నరేంద్ర మోడీ ఆ దాని అంబానీలకు కట్టబెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేద ప్రజల నుండి పావలా ఇచ్చి 75 రూపాలు లాక్కుంటున్నారని, సీఎం జగన్ రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని, రాష్ట్రంలో విశాఖ ఉక్కు మనదని, ఢిల్లీలో బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలకడం వాస్తవం కాదని వారి ప్రశ్నించారు. 9 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క పరిశ్రమ తెచ్చారో చెప్పాలన్నారు. ఈనెల 30న విజయవాడలో లక్ష మందితో మహాగర్జన కార్యక్రమానికి ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు మల్లికార్జున సిపిఐ ఏఆర్టిసి నాయకులు రైతు సంఘం నాయకులు నరసింహులు, తిరుపాల్ మహదేవ, సిద్ద లింగప్ప, నరసింహులు, నాగరాజు నాయక్, జయరాములు, పట్టణ కార్యదర్శి ఓంకార్, తిలక్, బుడెన్, లక్ష్మీదేవమ్మ, కవిత, గురుస్వామి, రాజు, రమేష్, గౌస్ పీరా, తిప్పేస్వామి, అంజి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాయదుర్గం మండల పరిధిలోని కాశీపురం గ్రామంలో రైతుల నుండి బలవంతపు భూ సేకరణను వెంటనే ఆపాలని సీపీఐ అనుబంధం ఎపి రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లికార్జున డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ లో బాధిత రైతులతో కలసి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ.సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూ సేకరణను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అసహనం వ్యక్తం చేశారు.వెంటనే ఆ ప్రక్రియ ఆపాలని డిమాండ్

చేశారు.2013 లో పార్లమెంట్లో ఆమోదం పొందిన భూసేకరణ చట్టానికి వ్యతిరేకంగా రెవెన్యూ అధికారులు,అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రైతులను భూ సేకరణ పేరుతో బెదిరించడం దుర్మార్గమైన చర్య అని ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, రూరల్ మండల కార్యదర్శి రమేష్,రైతు సంఘం నాయకుడు మనోహర్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము,కొట్రేష్,రైతులు సుధాకర్ రెడ్డి,రాజు,ఈశ్వరప్ప,లక్ష్మీదేవి, పెద్ద ఈరన్న,దేవేంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా పేదలకు నిర్మిస్తున్న జగనన్న ఇళ్లకు ఒక లక్షా 80 వేల రూపాయలు ప్రస్తుత ధరలకు ఏ కోశానా సరిపోదని, ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో తరిమెల గ్రామంలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు స్వరనాగప్ప, లక్ష్మి రంగయ్య, రవిశంకర్, ఓబిరెడ్డి, శ్రీనివాసులు, సిపిఐ నాయకులు శర్మాస్ వలి, దైవత్వం, భాస్కర్, పెద్దన్న, రామంజి, రాజు, సుమలత, శ్రీనివాసులు, చంద్రుడు, అనిల్ కుమార్, రామాంజనేయులు, నారాయణస్వామి, లక్ష్మక్క రామాంజనమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇళ్లకు 1,లక్ష 80 వేలు ఏమాత్రం సరిపోదని తక్షణం ఇళ్ల లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని హనుమేష్ నగర్ కాలనీలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో సిపిఐ నాయకులు సంతకాల సేకరించారు. ముఖ్య అతిథులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ జిల్లా నాయకులు అబ్దుల్ వహాబ్ లు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల లబ్ధిదారులందరూ మున్సిపల్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్.ఎం.డి గౌస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ,సీపీఐ నాయకులు మల్లయ్య, లక్ష్మీనారాయణ,మహిళా సమాఖ్య శివమ్మ,ఎఐవైఎఫ్ నాయకులు నందు, పాల్గొన్నారు.

విడపనకల్లు: పేదలకు ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని లేకుంటే ఒక్కొక్క పక్కా గృహ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు కేటాయించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నరాయుడు మండల కార్యదర్శి రమేష్, రైతు సంఘం నాయకులు నాగరాజు కోరారు. విడపనకల్లు మండల కేంద్రం పరిధిలోని వి. కొత్తకోట గ్రామంలోని జగనన్న కాలనీ లేఅవుట్‌ను సిపిఐ బృందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం నాయకులు నాగరాజు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉరవకొండ: జగనన్న కాలనీలో లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున ఆరోపించారు. సోమవారం ఉరవకొండ మండలంలోని వెలిగొండ, బుధగవి గ్రామాల్లో జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంతకాల సేకరణ కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి తలారిమల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, హనుమంతు, వీరితోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: జగనన్న ఇళ్ళకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ కామ్రేడ్ పార్వతమ్మ కాలనీ శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం 42 డివిజన్ లో జగనన్న ఇళ్ళ లబ్ధిదారులను కలసి అర్జీలు సేకరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ శాఖా కార్యదర్శి మునాఫ్,నాయకులు రమేష్, సుందర్ రాజ్,మాధవ నాయుడు, రాంబాబు,కమ్మక్క నాగమునెమ్మ,రమాదేవి, మోహన్, శంకర్ పాల్గొన్నారు.

పశువులకు వైద్య సేవలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: పాడి రైతులు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న మూగజీవాల సమస్యలను పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ జి.వి వెంకటేశులు పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 55 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స 70 దూడలకు డి వార్మింగ్ 35 పశువులకు ఇతర ఇతర సమస్యలతో బాధపడుతున్న వాటికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాస గుప్తా, మంజునాథ్, రామ్మూర్తి, ఎస్టీ చౌదరి, హేమంత్ ,పాల్గొన్నారు.

గ్రామ పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పెంచలపాడు పంచాయతీలో గ్రామస్తులకు తాగునీటి సరఫరా వున్న బావి ఇరువైపులా చుట్టూ కంప చెట్లు పెరగడంతో సోమవారం సర్పంచ్ నాగేపల్లి పార్వతి, వైఎస్సార్సీపీ సిపి నాయకులు కేశన్న ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. గ్రామ పరిశుభ్రత మొదటి ప్రాధాన్యతని, గ్రామంలోని తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, పరిసరాల శుభ్రత తమకి మొదటి ప్రాధాన్యతని తెలిపారు.

పంట కోత ప్రయోగాలతో ప్రయోజనం

విశాలాంధ్ర-విడపానకల్లు: మండల పరిధిలోని పాల్తూరు పంచాయతీ గాజుల మల్లాపురం గ్రామంలో సోమవారం రైతు కెసి రంగస్వామి పప్పుశనగ పంటలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఉరవకొండ వ్యవసాయ శాఖ డివిజన్ ఏ డి ఏ పద్మజ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 699, 3.20 ఎకరాల విస్తీర్ణంలో 5లి5 ప్లాటు నందు 3.260 కేజీల దిగుబడి వచ్చిందని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య , ఏఈఓ రాఘవేంద్ర, ఏఎస్ఓ పర్వతయ్య తెలిపారు. ఎంపీఈఓ సౌందర్య, ఇన్సూరెన్స్ ప్రతినిధులు ఓబులేసు, శ్రీనివాసులు, గ్రామ అడ్వైసరీ బోర్డు చైర్మన్ శంకర గౌడ్, ఎర్రిస్వామి, వన్నా రెడ్డి, కావలి వెంకటేష్, ఓంకార్ రెడ్డి, రాము రెడ్డి, వీఆర్వో పక్కీరప్ప రైతు పాల్గొన్నారు.

బంగారు కిరీటం అందజేత

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో వున్న లక్ష్మీదేవికి సోమవారం బంగారు కిరీటం అందజేసినట్లు ఆలయ అర్చకుడు హరి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏసీబీ సూపరింటెండెంట్ చెదుర్ల ఆనంద్, పద్మావతి దంపతులు,తమ ముగ్గురు కుమారులతో కలిసి ఎనిమిది లక్షల 50వేల రూపాయల విలువగల 13 తులాల బంగారు కిరీటం లక్ష్మీదేవి అమ్మవారికి అందజేశారన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆయకట్టుకు సాగునీరును పెంచాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలో గుంతకల్ బ్రాంచ్ కెనాల్ (జిబిసి)ఆయకట్టు ద్వారా సాగు చేస్తున్న వివిధ గ్రామాల రైతులు అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి గడేకల్లు, డొనెకల్లు , విడపనకల్లు, ఉండబండ, పాల్తూరు రైతులు తమ సమస్యను తెలపడం జరిగింది. మిరప పంటకు నల్ల తామర రావడం వల్ల రావలసిన సమయానికి పంట దిగుబడి రాలేదు అని, మరికొన్ని రోజులు సాగునీరు అందించాలని, దీనివల్ల మిరప పంట మరియు ఖరీఫ్, రబీ కింద సాగు చేస్తున్న జిబిసి ఆయకట్టుకు చివరిన ఉన్న గ్రామ రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున సాగునీరు వంపిణీ 280కు పెంచాలని, అదేవిధంగా బ్రిడ్జిలు దగ్గర పలుచోట్ల మట్టితో పూడుకుపోవడం వల్ల చివరి ఆయకట్టు కింద ఉన్న రైతులకు అందాల్సిన సాగునీరు అందడం లేదని, వెంటనే మా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, దీనివల్ల చివరి ఆయకట్టు కింద సాగుచేస్తున్న రైతులకు సాగునీరు అందుతుందని, వివిధ గ్రామాల రైతులు ఫోన్లో కోరడం జరిగింది. రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి రైతుల సమస్యలుని వ్యవసాయ శాఖ సంబంధించిన అధికారులకు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. రైతులకు తప్పకుండా లాభం చేకూరేలా కృషి చేస్తామని అధికారులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికి తెలపడం జరిగింది. రైతులు తెలిపారు.

ఘనంగా లోకేష్ జన్మదినం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోదాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కూళ్ళాయప్ప, యం.ఆదినారాయణ, బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శులు ముతవల్లిబాష, మహ్మద్ గౌస్, బెస్త సాధికారిక పార్లమెంట్ అధ్యక్షులు బెస్త అమర్నాథ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, తరిమెల కుమార్, డి.నాగేంద్ర, గద్దం నారాయణ, రాజాబాబు, నల్లప్ప,ముంతావెంకటేష్, రత్నమయ్య, పాల్గొన్నారు.

గుంతకల్లు : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గుంతకల్లు పట్టణంలో టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో నారా లోకేష్ పేరుపై అర్చనలు చేపించారు. అదేవిధంగా పట్టణంలోని మస్తాన్వలి దర్గా లో లోకేష్ పేరుపై ప్రార్థన జరిపించారు. అనంతరం మాజీ

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పవన్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, తలారి మస్తానప్ప, టిడిపి నాయకులు రంజాన్ ,కురువ శివన్న, కురుబ సురేష్ ,బందా నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మన హాల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరహాల్ క్రాస్ వద్ద నారా లోకేష్ 40వ పుట్టినరోజు కేకు ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు స్వామి, పయ్యావుల అనిల్, మల్లీడు శీన, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, జనార్ధన్ పల్లి రామాంజనేయులు, యోగి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రం యాడికి బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద నా రా లోకేష్ జన్మదిన వేడుకలు తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. . జనవరి 27వ తేదీ నుండి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా పాదయాత్ర పోస్టర్ను తెలుగుదేశం నాయకులు విడుదల చేశారు. అనంతరం కేకు కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రమ నాయుడు, రాజశేఖర్, బొట్టు శేఖర్, మధురాజు, మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు, నెట్టికంటి, తాంద్రవిక్రమ్, గండికోట లక్ష్మణ్, సోమశేఖర్, నాగరాజు గౌడ్, చందన భాస్కర్, గౌస్ పీరా, తిప్పారెడ్డిపల్లి ఆదినారాయణ, దేవేంద్ర, దాదావలి, శ్రీనివాసులు, శంకర్, మనీ, హాజీవలి, సుధాకర్, చంద్రశేఖర్, నాగేంద్ర, జాఫర్, చిన్న రాముడు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: నగర శివార్లలోని సోములదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నవయుగ కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున కోరారు.ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ లో ఆపార్టీ నాయకులు కాలనీ వాసులతో కలసి జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవయుగ కాలనిలో విద్యుత్ స్తంభాలు, నియంత్రికలను ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం తక్షణమే కల్పించాలన్నారు.కరెంటు సరఫరా లేక పోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నవయుగ కాలనీలో సుమారు 200 ల కుటుంబాలు నివాసముంటున్నారని వెంటనే మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు.నగర సహాయ కార్యదర్శి రమణ నగర కార్యవర్గ సభ్యులు బంగారు భాష, గాది లింగ, రాజు, రామాచారి, పీరా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా విజన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర ను వివరించి,ఆయన స్వాతంత్ర సమర సంగ్రామంలో పాల్గొని "నాకు మీరు కొంత రక్తాన్ని ఇవ్వండి - నేను మీకు స్వేచ్ఛ ను ఇస్తాను" అనే నినాదం తో పోరాటం చేశారని తెలిపారు. ఉపాధ్యాయులు అమర్,రాయుడు, శేఖర్,కోటి పాల్గొన్నారు.

శెట్టూరు: నేతాజీ స్ఫూర్తితో యువత ఆదర్శంగా నిలవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు దివాకర్, అశోక్ కుమార్, రాజగోపాల్, అశ్వర్థ,జీవన్ బాబు,గోవింద రాజులు, ఓబులేసు,భాస్కర్ రెడ్డి మంజుల, కళ్యాణి, జయశ్రీ పాల్గొన్నారు.

వీధి దీపాల సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో వీధి దీపాలకు సంబంధించి విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు వీధి దీపాలు వెలగకుండా కనెక్షన్లను తొలగించారు. గత ఐదు రోజులుగా ఉరవకొండ పట్టణం లో చీకట్లు నెలకొన్నాయి. సోమవారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులు అనంతపురంలో గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. విద్యుత్ బకాయిలు త్వరలోనే చెల్లిస్తామని, వీధి దీపాల వెలిగేందుకు విద్యుత్ శాఖ అధికారుల నుంచి అనుమతి ఇప్పించాలని కోరడంతో వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్ఈ తో మాట్లాడి కనెక్షన్లను తిరిగి పునరుద్ధరించారు.

వృద్ధురాలికి వీల్ చేర్ వితరణ

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని నిట్టూరు గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనే వృద్ధురాలు తనదగ్గర ఉన్న పాత వీల్ చైర్ తను తిరగడానికి ఇబ్బందిగా ఉందని ఆమె బాగోగులు చూస్తున్న రామాంజనేయులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి శాఖ వారికి సమాచారం ఇచ్చారు. ఫౌండేషన్ వారు వారి వాట్సాప్ గ్రూప్లో ఈ విషయాన్ని పోస్ట్ చేసి దాతల నుంచి సహకారం కోరారు. కరోనా సమయంలో ఎంతోమంది ఆకలి బాధలు తీర్చిన యాడికి కి చెందిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు స్పందించి ఆమెకు కొత్త వీల్ చైర్ ని అందించారు .కొత్త వీల్ చైర్ అందించడం పట్ల లక్ష్మమ్మ, రామాంజనేయులు హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్, ధనుంజయ, చాంద్ బాషా , మన్సూర్,అంజి , తేజెంద్ర (జయరాం) మధు, జిలాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల కేంద్రములోని నూతన ప్రెస్ క్లబ్ లో విశాలంధ్ర క్యాలెండర్‌ను కదిరి ఎమ్మేల్యే పివి. సిద్దారెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మేల్యే మాట్లాడుతూ నిజాలను నిక్ష్య పాతంగా వెలుగులోకి తెస్తున్న పత్రిక విశాలంధ్రానని శుభాకాంక్షలు తెలిపారు. రిపోటర్ హరినాథ్ రెడ్డి. ఎంపీపీ రమణా రెడ్డి. జట్పీటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి. ఎంపిడిఓ శకుంతల.ఏపిహో మరియమ్మ. ఏవో భారతి.మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి.యువ నాయకులు సానె హరినాథ్ రెడ్డి.ప్రజా ప్రతినిదులు.మాజీ ప్రజా ప్రతినిదులు. పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: అవినీతికి పాల్పడు తున్న ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు ఆర్డిఓ రాఘవేంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్పీ కుంట మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పై అధికారులతో కుమ్మక్కై కొన్ని సంవత్సరాలు నుండి అవినీతికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి సిబ్బంది కూలీల నుండి 200నుండి 300 వరకు వసూళ్లు చేస్తు కష్ట జీవుల కడుపు కొడుతున్న కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు.మండల పరిధిలో కొన్ని పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలతో మామూళ్లు తీసుకుంటూ వారు పని చేయకున్నా పనిచేసినట్లు, అందులోనూ గతంలో చేసిన పనులలోనే మళ్లీ వాటి స్థానంలో పని కల్పించి వారికి బిల్లులు పెడుతున్నారని అనేక మార్లు అధికారుల దృష్టికి స్థానిక నాయకులు, ప్రజలు తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోయిందని తెలిపారు. ఇటీవల కాలంలోనే సోషల్ ఆడిట్ అధికారులు నిర్వహించారని పేర్కొన్నారు. జనవరి నుంచి పనులు ప్రారంభమయ్యాయి ఈ రెండు వారాలలో పనులు ఎక్కడెక్కడ పెట్టారో ఎవరెవరికి బిల్లులు పెట్టారో ఒకసారి పై అధికారులు వెల్లి తనిఖీ చేస్తే వారి బండారం మొత్తం బయటపడుతుందన్నారు. సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శులు ఇమ్రాన్, రాజేష్, పట్టణ కార్యదర్శి లియకత్ అలీ, రైతు సంఘం జిల్లా నాయకుడు మధు, ఏ ఐ టియూసీ జిల్లా నాయకులు మధు, ఏ ఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలు సద్వినియోగం చెసుకోండి

విశాలాంధ్ర - అగళి : విద్యార్థులు బ్యాంక్ లో ఖాతాలు తెరిచి సేవలను సద్వినియోగం చెసుకోవాలని స్టేట్ బ్యాంక్ సిబ్బంది హరీష్ సూచించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో సోమవారం ఉన్నత పాఠశాల కళాశాల విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలను తెరిపించారు. ఈసందర్భంగా బ్యాంక్ సేవలపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు.మడకశిర స్టేట్ బ్యాంక్ అధికారులు కళాశాల వద్దనే ఇంటర్మీడియట్ విద్యార్థుల సర్టిఫికెట్లు, ఫోటోలు తీసుకుని బ్యాంక్ పాస్ బుక్,తోపాటు ఎటి ఎం కార్డ్ అందచేస్తారు. ప్రిన్సిపాల్ వై . చక్రధారి, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుందాం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ, ఏఐటీయూసీ పిలుపుమేరకు విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం ప్రవేటికరణను నిరసిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బయన్న ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వారి సందర్భంగా మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ తో అనేకమంది ఉపాధి కోల్పోతారని, ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ ప్రైవేటీకరణ వలన అనేక నష్టాలు జరుగుతాయని, ప్రభుత్వము ప్రయత్నిస్తున్న యత్నాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని బస్నేపల్లి, చెన్నేకొత్తపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను సోమవారం టీడీపీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బసినేపల్లి గ్రామానికి చెందిన కార్యకర్త వీరనారాయణ కుటుంబాన్ని అదేవిధంగా మండల కేంద్రంలో వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్న బోయ గోపాల్ కుటుంబాన్ని పరామర్శించారు. మండల నాయకులు మాజీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, గేటు కిష్టప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ కార్యాలయము నందు సోమవారం ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ చైర్మన్ ఉమర్, వైస్ చైర్మన్ నందిని, వైశాలి శంకర్ రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివశంకరప్ప పాల్గొని ప్రారంభించారు.

కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్రస్థాయి కబడ్డీ సీనియర్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ కే హెచ్ డిగ్రీ కళాశాలకు చెందిన పి. శ్రీనివాసులు, ఎం. రాజు అనే విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.ప్రభాకర్ రెడ్డి సోమవారం విలేకరులతో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇరువురు విద్యార్థులు 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు విశాఖపట్నం అంకు పాల్యంలో జరిగే 70వ అంతరాష్ట్ర సీనియర్ కబడ్డీ పోటీలకు అనంతపురం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ ఆనందు, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీవుల, కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, పావని, పుష్పావతి, గౌతమి, అభినందించారు.

అనుమానితుల సమాచారం ఇవ్వండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రైళ్లలో ఎవరైనా అనుమానితులు సంచరిస్తూ ఉంటే వెనువెంటనే జీఆర్పి పోలీసులకు సమాచారం అందించాలని తద్వారా నేర నియంత్రణ సులభం అవుతుందని, రైల్వే జీఆర్పి.ఎస్ఐ.. గోపి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం రైల్వే స్టేషన్ నందు గల వెండర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేసి, నేర నియంత్రణ వివరాలను వారికి తెలియజేశారు. రైల్వే జీఆర్పి హెడ్ కానిస్టేబుళ్లు విజయకుమార్, సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక రోద్దకాంబదేవి ఆలయ పున:నిర్మాణానికి రోద్దకంపల్లి గ్రామస్తులు సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులకు ఒక లక్షా 1000 రూపాయలు అందజేయడం జరిగింది. గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి నుండి మరొ'కమారు విరాళాలు అందించడం జరుగుతుందని కమిటీ సభ్యులకు తెలియజేశారు.

ఘనంగా కల్యాణ మహొత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బసవన్న కట్ట వీది గల త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో రెండు రోజులపాటు ఉమా త్రిలింగేశ్వర కళ్యాణ మహొత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ, భక్తులు, దాతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మొదటిరోజు ఆదివారం విశేష పూజలతోపాటు కలశ స్థాపన ,ప్రదోషకాల పూజ, నవగ్రహ హెూమాలు నిర్వహించారు. తదుపరి రెండవ రోజు ఉదయం ప్రాత: కాల కలశార్చన, ఉత్సవమూర్తులకు ప్రాణ ప్రతిష్ట, ప్రత్యేక పూజలను అర్చకులు రాఘవ, విజయకుమార్, రాజశేఖర్, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. కలశ ఉద్వాసన, మార్జన, పుష్పార్చన, కుంకుమార్చన తదితర పూజలు కూడా కన్నుల పండుగగా అర్చకులు నిర్వహించారు. తదుపరి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్ లు భాగ్యలక్ష్మి, పెనుజురి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, కౌన్సిలర్లు, అధికారులు కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్, వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులతో పాటు కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, కేతా లోకేష్ ,గజ్జల శివ, జన్నే వెంకటేష్, జన్నే సురేష్ పాల్గొన్నారు.

టోల్ గేటును మూసివేయండి

విశాలాంధ్ర-లేపాక్షి: మండలం లోని చోళ సముద్రం దగ్గర హైవే పై ఉన్న టోల్ గేట్ లో మరుగు దొడ్లు, నీటి సౌకర్యం మౌలిక వసతులు కూడా లేని పరిస్థితి నెలకొందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ ఆగ్రహించారు. సోమవారం ఉదయం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్ గేట్ నిబంధనలు ప్రకారం అంబులెన్స్ లేదు , త్రోయింగ్ వాహనం లేదు , అగ్నిమాపక సంబంధించి కూడా అనుమతి లేదు, ప్రథమ చికిత్స చెయించాడనికి ఎటువంటి పరికరాలు లేనిపరిస్థితి కాని ప్రజలతో మాత్రం టోల్ గేట్ రూసుము వస్సులు చేస్తున్నారన్నారు. నాయకులు లక్ష్మినారాయణ, లేపాక్షి మండల నాయకులు క్రిష్ణ మూర్తి , లారి డ్రైవరు శ్రీనివాసులు,గణేష్,రమచంద్ర,గంగధరప్ప,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే సీపీఐ పోరుబాట

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రజల సమస్య పట్ల సిపిఐ పరిష్కార దిశగా నిరంతరం పోరాటం సలుపుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సిపిఐ పోరుబాట కార్యక్రమంలో స్థానిక కొనుటూరు వద్ద జగనన్న కాలనీలో పర్యటించింది. అనంతరం లబ్దిదారులతో నాయకులు చర్చించి, సమస్యలను తెలుసుకుని సంతకాలను సేకరించారు. తదుపరి మధు మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం ఇస్తున్న రూ .1,80,000 వెనువెంటనే ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని, దీంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్దిదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా టిట్కో ఇలా నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి, లబ్దిదారులకు అందజేయాలని వారు తెలిపారు. పట్టణాలలో ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రతి పేదవాడికి రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలను ప్రభుత్వం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. తదుపరి లబ్దిదారులతో సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహా ధర్నా కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, మురళి, సిపిఐ నాయకులు శ్రీధర్, బాల రంగయ్య, శ్రీనివాసులు, నాగరాజు, శీన పాల్గొన్నారు.

అమడగూరు: స్థానిక మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో సిపిఐ పోరుబాట పోస్టర్లను విడుదల కార్యక్రమం సిపిఐ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి డివిజన్ సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు, మండల కార్యదర్శి నారాయణస్వామి హాజరయ్యారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుబాటను విజయవంతం చేయాలని పోస్టర్లను విడుదల చేశారు. ఉప్పు పకీరప్ప, శివన్న, అంజి, లక్ష్మీదేవి, పాల్గొన్నారు.

అటెండెన్స్‌ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో సిపిఐ అనుబంధ అంగన్వాడీలు (ఏఐటీయూసీ) సిపిఐ జిల్లా నాయకుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్‌కు అథారిటికేషన్ అటెండెన్సు రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గౌరవ వేతనం తీసుకుంటున్న వారి పై అథారిటీ కేషన్ అటెండెన్స్ రద్దు చేయాలి, మారుమూల ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీలకు నెట్ కనెక్షన్ లేకపోవడంతో ఇబ్బందులు పడకుండా చేయాలి, ప్రతి అంగన్వాడీ కార్యకర్తను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గౌరవ వేతనం రూ.26,000 ఇవ్వాలి, ప్రతినెల 5వ తేదీన వేతనం తో పాటు వైయస్సార్ సంపూర్ణ పోషణ బిల్లు, సిబి ఈవెంట్ బిల్లు, గ్యాస్ బిల్లు, టిఎడిఎ బిల్లులు, చెల్లించాలి, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి, రిటైర్డ్ మెంట్ తర్వాత 50 శాతము వేతనం చెల్లిస్తూ ఉండాలి, ఈ నేపథ్యంలో తహసిల్దార్ నాగరాజు స్పందిస్తూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జయ చంద్రారెడ్డి, నాయకుడు వెంకటేశులు, వాటి కార్యకర్తలు ఆనందమ్మ. మాలిని, శశికళ, భాగ్యమ్మ, పాల్గొన్నారు.

హిందూపురం పై వైసీపీ జెండా ఎగరాలి

విశాలాంధ్ర - హిందూపురం : పురంపై వైసీపీ జెండా ఎగరాలని, అందుకు ప్రజలు సహకారం అందించాలని మహిళ నేత చౌలూరు మధుమతి పిలుపునిచ్చారు. ఆమె నిర్వహిస్తున్న ప్రజలతో మమేకం కార్యక్రమంలో ఆదివారం రాత్రి సంతే బిదనూరు పంచాయతీ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. తుంగేపల్లి గ్రామంలో గతంలో దివంగత నేత మాజీ సమన్వయకర్త చౌలూరు రామకృష్ణా రెడ్డి అంగవైకల్యం తో ఇబ్బంది పడుతున్న కుటుంభానికి అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న మధుమతి వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆమె గడప గడపలో ప్రజల ను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఆమె తో వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు నడవగా ప్రజలు కూడా ఆమెకు మద్దతుగా నినాదాలు చేశారు. నాయకులు పి. లోకేష్ రెడ్డి తోపాటు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్ళీ జగన్ కి అవకాశం కల్పిస్తే రాష్ట్రం అదొగతే

విశాలాంధ్ర - అగళి: వైసీపీ నుంచి ఇరిగేపల్లి శశిధర్ బుష్ హనుమంతు, గొల్లహట్టి గుడ్డప్ప, రాము తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరినారు.

రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్ కి అవకాశం కల్పిస్తే రాష్ట్రం అదొగతి అవుతుందని మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మండలపరిధిలోని ఇరిగేపల్లి పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ రానున్నా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి నిచేస్తేనే రాష్ట్రానికి మనుగడ సాధ్యమౌతుందని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. తోలుత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు శ్రీ నారా లోకేష్ బాబు 40 వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ ఉమేష్, మండల అధ్యక్షులు కుమార్ స్వామి, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు మంజునాథ్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, సీనియర్ నాయకులు కల్లప్ప, ఇరిగేపల్లి సర్పంచ్ లక్ష్మమ్మ, లింగరాజు, కోడిపల్లి సర్పంచ్ నరసింహామూర్తి, ప్రధాన కార్యదర్శి జయన్న, క్లస్టర్ ఇంచార్జ్, శివకుమార్, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదినం

విశాలాంధ్ర-బుక్కపట్నం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని జానకంపల్లి గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ యువగలం పేరుతో నిర్వహిస్తున్నటువంటి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని, నారా లోకేష్ పాదయాత్రలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, హిందూపురం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, టిఎన్ఎస్ఎఫ్ పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు సురేందర్ రెడ్డి, టైలర్ లక్ష్మీనారాయణ, హరినాథ్, విజయ్, సంతోష్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు,విద్యార్థి సంఘం నాయకులు కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు . 27వ తేదీన జరిగే యువగలం పేరుతో మహా పాదయాత్ర విజయవంతం కావాలని, చంద్రన్న రాజ్యం రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆహ్మద్ అలీ, టి ఎన్ ఎస్ ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కె.వి.సల్మాన్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి రోషన్, ప్రవీణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు లోకేష్,రామ్,అఖిల్ పరిటాల వంశీ,రాజశేఖర్,జగదీష్,అనిల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ: మండలం కేంద్రంలోని సవితమ్మ కార్యాలయంలో యువ నాయకులు నారా లోకేష్ 40 వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ నెల 27 వ తేదీన నారలోకేశ్ యువగళం 400 రోజులు ,4000 కిలోమీటర్ల పాదయాత్ర కు సంబంధించి యువగళం పోస్టర్లు విడుదల చేసారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేసారు.

కొత్తచెరువు: మండలంలోని మైలేపల్లి కరుణా వృద్ధాశ్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, అనంతపురం టీడీపీ నగర అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న, టీ. ఎన్. యూ. టి. యూ. సి. రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి పెదమారెప్ప కలసి 50మందికి దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. చలికాలంలో ఆశ్రమంలోని వృద్ధులు, అనాధ పిల్లలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యావీటిని పంపిణీ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు జరిపిటి కృష్ణమూర్తి, కళ్యాణదుర్గం అధ్యక్షులు నాగరాజు, అనంతపురం నగర తెలుగు యువత ఉపాధ్యక్షులు దలవాయి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి గోనిమేకలపల్లి గ్రామానికి చెందిన చాకలి నారాయణప్ప(65) స్థానిక చెరువులో చేపల వేటకు వెళ్లేవాడు. సోమవారం చెరువులో వల వేసి చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు బంధువులు చెరువులో గాలింపు చేయగా అప్పటికే నారాయణప్ప మృతి చెందాడని తెలియజేశారు.

వైభవంగా ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కేపిటి వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో సోమవారం అర్చకులు, ఆలయ కమిటీ, భక్తాదులు, దాతల ఆధ్వర్యంలో వాసవి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఆర్యవైశ్యులు నిర్వహించుకున్నారు. తొలుత వాసవి ఉత్సవ విగ్రహానికి విశేష పూజలతో పాటు వివిధ పూలతో చేసిన అలంకారణాలు భక్తాదాలను ఎంతగానో ఆకట్టుకుంది. మూల విరాట్ కు అభిషేకము కలశ స్థాపన 102 కలశములకు పూజా, దాతలచే అగ్ని ప్రతిష్టాపన, గణపతి ,సుదర్శన, నగరేశ్వర, నవగ్రహ హెూమములును అర్చకులు నారాయణమూర్తి, చంద్రశేఖర్ శర్మ నిర్వహించి, సర్వ గాయత్రీ మూల మంత్రములో ఖడ్గమాలను చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురలీధర్, ఓవి ప్రసాద్, భీమిశెట్టి కృష్ణమూర్తి, వాసవి మహిళా మండలి అధ్యక్ష ,కార్యదర్శులు పలు కమిటీల అనుబంధ సంస్థలు సభ్యులు పాల్గొన్నారు.

నెలసరి బాడుగపై వేలం పాట

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్లో ఇటీవల నూతనంగా కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ ను నిర్మాణం పూర్తి దశలో ఉందని, ఇందు గాను మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ బ్లాక్ నెంబర్ 3 గ్రౌండ్ ఫ్లోర్ లో నెలసరి బాడుగ పై 25వ తేదీ ఉదయం 11 గంటలకు 36 షెడ్లు కొరకు వేలంపాట కూరగాయల మార్కెట్ ఆవరణమునందు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ ఆఫీసులో విలేకరులతో వారు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు కేవలం నెలసరి బాడుగ పై మాత్రమే వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. వేల మునందు పాల్గొను వారు పదివేల రూపాయల డిపాజిట్ ను, మున్సిపల్ కమిషనర్ పేరిటన డిడితోపాటు, సాల్వెన్సీ సర్టిఫికెట్ను వేలముకు కనీసం ఒక గంట ముందు సమర్పించవలనని తెలిపారు. అదేవిధంగా మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నందు బ్లాక్ నెంబర్ 3 గ్రౌండ్ ఫ్లోర్ 36 షెడ్లకు వేలంలో పాల్గొని దంచిన వారు 75 వేల రూపాయలు విలువగల సాల్వెన్సీ సర్టిఫికెట్ను హాజరు పరచవలనని,లేనియెడల 75 వేల రూపాయలు నగదు కానీ, డిడి రూపంలో మున్సిపల్ కార్యాలయంలో సమర్పించవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ ఆనంద్ ,ఇంజనీరింగ్ డీఈ. వన్నూరు స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త ఆదినారాయణ అనారోగ్యంతో చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సోమవారం ఆదినారాయణ మృతదేహానికి నివాళులు అర్పించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.4000 ఆర్థికసాయం అందించారు. టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, జంగం వెంకట్రాముడు, నారాయణస్వామి, ఈశ్వరయ్య, సుధీర్ పాల్గొన్నారు.

టీడీపీపై అక్కసుతో జీవో1 తీసుకొచ్చారు

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు బికె. పార్థసారథి ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌పై విరుచుకుపడ్డారు. మోసాలు, మోసకారి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ డొల్లతనం, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత బయటపడుతున్నాయనే అక్కసుతో, కక్షపూరితంగా జీఓ1ను తీసుకొచ్చారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం 5ఏళ్ల పాలనలో 19లక్షల పెన్షన్లను పెంచితే జగన్ రెడ్డి ఈ 3.7సంవత్సరాల కాలంలో కేవలం 10లక్షల పెన్షన్లే పెంచాడు. ఏదో ఒక విధంగా చంద్రబాబు రోడ్ షోలు, బహిరంగ సభలు, జనవరి-27న లోకేష్ పాదయాత్రలను ఆపాలనే దురుద్దేశంతో జీవో తెచ్చారన్నారు. ముందుగా నారా లోకేష్ యొక్క 40వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు అనంతరం యువగలం పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు.